సూర్య
www.suryaa.com
రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్
గురువారం 30 మే 2024
పేజీలు : 8

# అమ్మ ఆదర్శపాఠశాలలో అభివృద్ధి పనులు పరిశీలించిన డిఇఒ

- పాఠశాలల హెచ్.ఎంలతో సమావేశ అనంతరం కలకొండ, చంద్రాయన్‌పల్లి పాఠశాలలను సందర్శించిన డిఇఒ
- విద్యాసంవత్సర ఆరంభం నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేసేలా కృషి చేయాలని ఆదేశాలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 29): మాడ్గుల మండలంలోని కలకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చంద్రాయన్‌పల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత అమ్మ ఆదర్శ పాఠశాలలను బుధవారం రంగారెడ్డి జిల్లా విద్యా శాఖాధికారి సుశీం ద్రరావు సందర్శించారు. మిగతా 2లో

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరపాలి

## దశాబ్ది ఉత్సవాలు మూడు రోజులపాటు జరుపుకోవాలి : ఎమ్మెల్యే సబితా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 29): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల భాగంగా జూన్ 1, 2, 3 తేదీలలో మూడు రోజుల పాటు బి ఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరపాలని రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వర నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి కోరారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల్ గూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... జూన్ 1వ తేదీన అమరవీరుల స్తూపం వద్ద రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగాలు చేసిన అమరులకు పుష్పాంజలి ఘటించి ఘన నివాళి అర్పించాలని, రెండవ తేదీన తెలంగాణ ఆవిర్భావమైన దశాబ్ది కాలంగా గడుస్తున్న నేపథ్యంలో పలు ఆసుపత్రుల, అనాధ శరణాలయాలలో పార్టీ ఆధ్వర్యంలో పండ్లు, స్వీట్లు పంపిణీ కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా జూన్ 3 న భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ద ముగింపు వేడుకలు నిర్వహించాలని ఈ సందర్భంగా పార్టీ జెండా ను ఎగిరివేయాలని కోరారు. తెలంగాణ సాధించి స్వరాష్ట్రంలో మొట్ట మొదటి తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజల సహకారంతో దశాబ్ద కాలం పాటు ప్రగతిని సాధించి దేశానికి ఆదర్శంగా తెలంగాణను నిలిపిన ఘనత గత భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రభుత్వానికి దక్కుతుందని ఆమె అన్నారు. ఈ చారిత్రాత్మక సందర్భంలో దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించాలని సబితా రెడ్డి బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపు ఇచ్చారు. గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు కార్యకర్తలు పార్టీ అందించే సూచనలను అనుసరించి వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బి ఆర్‌ఎస్ కార్య కర్తలు కార్పొరేషన్ అధ్యక్షులు, కోఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు అభిమానులు యువకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు

# అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి



**జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మే 29): జూన్ 2న జరిగే పదవ రాష్ట్ర తెలంగాణా అవతరణ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. బుధ వారము టెలి కాన్ఫరెన్సు ద్వార అది కారులకు పలు సూచనలు చేశారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు, అధికారులు సమన్వయంతో రాష్ట్ర అవతరణ ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కార్యాలయాలలో ఉదయం 8.30 గంటలకు పతాకావిష్కరణ జరగాలని ఆదేశించారు. 2వ తేది న అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం తొమ్మిది గంటలకు కలెక్టర్ కార్యాలయంలో పతాకావిష్కరణ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడునని , కల్లెక్ట్రేట్ ఆవరణలో శానిటేషన్, త్రాగునీరు, టెంట్లు, కుర్చీలు, డయాస్ , సౌండ్ సిస్టం , విద్యుత్ , పుష్పాలంకరణ , స్నాక్స్ ఏర్పాట్లు చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు. 5 సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలనీ జిల్లా విద్యా శాఖా అధికారికి ఆదేశించారు. అధికారులు సమన్వయము తో ఏర్పాట్లు చేయాలనీ, కల్లెక్ట్రేట్ సముదాయం లో ఉండే అన్ని శాఖల అధికారులు వారి సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ ఆదేశించారు.

### గండిపేట్ మండల పరధిలో

# ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే చర్యలు

- ప్రభుత్వ స్థలాలు, చెరువులపై దృష్టి పెట్టిన కలెక్టర్
- గండిపేట్ మండల తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి
- గంధంగూడలోని కోట్లాది విలువైన ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు - ప్రజావసరాల కోసం వినియోగించాలని కోరుతున్న స్థానికులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 29) : కబ్జా చెర నుంచి కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్, గండిపేట్ మండల తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డిలు బుధవారం కూల్చివేశారు. వివరాల్లోకి వెళితే బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 51 లో 9.36 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది. మిగతా 2లో

# గాయత్రి నర్సింగ్ హోమ్‌లో కడుపు 'కోత' లే ఎక్కువ..!

- ఆసుపత్రిని అకస్మిక తనిఖీ చేసిన డిఎం అండ్ ఎచ్ఓ పల్వాన్‌కుమార్
- ఆసుపత్రి యాజమాన్యానికి నోటీసులు అందజేత
- ఎక్కువ మొత్తంలో సీజెరియన్ ప్రసవాలకు గల కారణాలను తెలుపాలని ఆదేశం




గాయత్రి నర్సింగ్‌హోమ్ ఆసుపత్రి



రికార్డులను తనికీ చేస్తున్న జిల్లా అధికారి పల్వాన్ కుమార్

వికారాబాద్ జిల్లాప్రతినిధి, మేజర్‌న్యూస్ (మే 29): వికారాబాద్ పట్టణం లోని గాయత్రి నర్సింగ్ హోమ్‌ను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. పల్వాన్‌కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో నర్సింగ్ హోమ్ లో జరిగే ప్రసవాలు అన్ని కూడ సీజెరియన్ ప్రసవాలు జరిగినట్లుగా గుర్తించినట్లు తెలిపారు. పేషెంట్ కే షీట్స్ కూడా అసంపూర్తిగా నమోదు చేసినట్లు గుర్తించారు. ఆసుపత్రి యాజమాన్యానికి, సీజీరియన్ ప్రసవం చేయడానికి గల కారణాలు కే షీట్‌లో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. ఆసుపత్రిలో జరిగిన ప్రసవాలు అన్ని కూడా సీజీరియన్ ప్రసవాలు కావడానికి గల కారణాలు తెలుపాలని నోటీసులుజారి చేసినట్లు తెలిపారు. జిల్లా పరిధిలోని గైనకాలజిస్టులు అందరు కూడా ఖచ్చితంగా సాధారణ ప్రసవాలు జరిగే విదంగా జాగ్రత్త వహించాలన్నారు. తప్పనిసరి పరిస్థితులలో మాత్రమే సీజీరియన్ ప్రసవాలు చేయాలని మరియు పేషెంట్ కేసు షీట్ లో పూర్వ మరియు ప్రస్తుత గర్భస్థ చరిత్ర, అలాగే ఆపరేషన్ థియేటర్ నోట్స్, చికిత్స మరియు డిశ్చార్జ్ సమ్మరీ కచ్చితంగా నమోదు చేయాన్నారు. ఇండికేషన్స్ ఉన్నప్పుడు మాత్రమే సీజీరియన్ ఆపరేషన్లు చేయాలన్నారు. క్లినికల్‌ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టు 2010 ప్రకారం సి-సెక్షన్ నిబంధనలు ఉల్లంఘించిన గైనకాలజిస్టులు మరియు ఆసుపత్రియజమాన్యం పైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఆసుపత్రులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంసిఎచ్ ప్రోగ్రాము అధికారి సాయి బాబా, శ్రీనివాసులు, డిప్యూటీ మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన ఏఓ అరుణకుమారి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ ( మే 29): ఆమనగల్లు పట్టణంతో పాటు మండలంలో వివిధ గ్రామాలలో ఉన్న ఎరువులు, విత్తనాల దుకాణాలను బుధవారం మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమనగల్లు పట్టణంలోని తిరుమలఫెర్టిలైజర్స్ , సూర్య అగ్రి షాప్, లక్ష్మీ వెంకటేశ్వర అగ్రి షాప్, ధనలక్ష్మి ట్రేడర్స్‌లను ఆమె తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విత్తనాలు , ఎరువులు, పురుగు మందులు



రైతులకు అధిక ధరలకు విక్రయించరాదని, కొనుగోలు చేసిన ప్రతి రైతుకు విధిగా బిల్లులు ఇవ్వాలని, ఈపాస్ ద్వారానే ఎరువులు విక్రయించాలని సూచించారు. అనంతరం మండల పరిధిలోని పోలెపల్లి గ్రామంలో ఏ.ఓ అరుణకుమారి ఆధ్వర్యంలో విత్తనాల ఎంపిక, కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అమ్మ ఆదర్శపాఠశాలలో అభివృద్ధి పనులు పరిశీలించిన డిఇఓ



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా మండల ఇంచార్జ్ విద్యాధికారి సర్ధార్‌నాయక్, పంచాయతిరాజ్ ఇంజనీరింగ్ శాఖ సహాయ ఇంజనీర్ సూర్యవంశీ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కసిరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, గుజ్జరి నర్సింహ్మలతో కలిసి అమ్మ ఆదర్శ కమిటిల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను డిఇఓ పరిశీలించారు. ఈ విద్యాసంవత్సరం ఆరంభం నాటికల్లా మరమ్మత్తు, అభివృద్ధి పనులను పూర్తిచేసేలా అధికారులు , కమిటీలు కృషిచేయాలని సూచించారు. అంతకుముందు మండల పరిషత్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో డిఇఓ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడిఓ సరస్వతి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, రాజు, గౌరి, రాజేశ్వర్‌రెడ్డి, గోపాల్, నవీన్‌కుమార్, ఎం.ఐ.ఎస్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే నా ధ్యేయం : సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్:ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హైకోర్టు కాలనీ మరియు బి.డి.ఎల్.కాలనీ లలో బుధవారం పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ పక్క కాలనీ నుండి వచ్చే వరదనీరు వల్ల మా యొక్క కాలనీల నందు ఇండ్లు,కమ్యూనిటి కేంద్రాలు,దేవాలయం నీట మునగడం జరుగుతుంది అని తెలిపారు.కావున నూతన ట్రంక్ లైన్ నిర్మాణం చేపట్టాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మీ యొక్క కాలనీ సమస్యల మీద నాకు పూర్తి అవగాహన ఉందని తెలిపారు.గతంలోనే ట్రంక్ లైన్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.అయితే అట్టి ట్రంక్ లైన్ నిర్మాణంలో భాగంగా పక్కన ఉన్న ఒక ప్రైవేట్ యాజమాన్యం స్థలం అడగడం జరిగింది.వారు నిరాకరించడం జరిగింది.దానితో కొంత మేర పనులు ఆలస్యం జరిగింది అని తెలిపారు.అప్పుడే అక్కడికి విధి నిర్వహణలో భాగంగా అధికారులు అక్కడికి రావడం జరిగింది.నూతన ట్రంక్ లైన్ పనుల్లో భాగంగా ఎత్తుపల్లాలు చూసుకొని పనులు చేయాలని అధికారులకు సుధీర్ రెడ్డి సూచించారు.ఇట్టి పనుల్లో బాగంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరడం జరిగింది.నియోజకవర్గ పరిధిలోని వరదనీటి సమస్యలు తప్పకుండా పరిష్కారం చేయడం జరుగుతుందని,అట్టి పనుల్లో కొంత జాప్యం జరుగుతోందని వాటికి కాలనీవాసులు తమ సహాయ,సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో జీ.హెచ్.ఎం.సీ.ఈ.ఈ.రమేష్ బాబు,ఏ.ఈ.చంద్రశేఖర్ రెడ్డి,నాయకులు దీపావళి శ్రవణ్,దీపావళి శ్రీకాంత్,కాలనీవాసులు చంద్రశేఖర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గండిపేట్ మండల పరధిలో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే చర్యలు




**మొదటిపేజీ తరువాయి...** ఈ స్థలాన్ని గత ప్రభుత్వ బీఆర్ఎస్ పార్టీ పెద్దలు గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అప్పటి కలెక్టర్‌ను ఒత్తిడి చేసి 9.36 గుంటల ప్రభుత్వ స్థలాన్ని పాస్ బుక్‌లను పొందారు. ప్రభుత్వం మారడంతో ప్రస్తుత ముఖ్యమంత్రి అన్యాక్రాంతమైన ప్రభుత్వ స్థలాలను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని తెలుపడంతో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ జిల్లాలోని విలువైన భూములను ఒక్కోటిగా స్వాధీనం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో గంధంగూడ గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 51 లోని 9.36 ఎకరాల స్థలం కబబాకు గురి కావడంతో బుధవారం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ స్థలాన్ని ఆయన సొంతం చేసుకోవడానికి ఈ మధ్య కాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి మారాడు. అయినా కూడా అధికారులు ఉపేక్షించకుండా ప్రభుత్వ స్థలాన్ని కాపాడి ఆ స్థలంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. భారీ పోలీసు సిబ్బంది సహకారంతో ఈ విషయంపై స్థానికులు ఫిర్యాదులు చేయడంతో పలు వార్త పత్రికల్లో కథనాలు రావడంతో ఎట్టకేలకు అధికారులు స్పందించి విలువైన స్థలాన్ని కాపాడారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాన్ని వృధాగా ఉంచకుండా పార్కుకు, క్రీడా ప్రాంగణానికి, ఆసుపత్రికి కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు. లేని యెడల ఇలానే ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమవుతాయని వారు తెలిపారు. ఈ మేరకు గండిపేట్ మండల తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. గండిపేట్ మండలంలోని ప్రభుత్వ స్థలాల జోలికి ఎవరూ వచ్చినా ఉపేక్షించేది లేదని, వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్యాక్రాంతమైన ప్రభుత్వ స్థలాలను స్వాధీనపరచుకొని ప్రభుత్వ సూచిక బోర్డులను ఏర్పాటు చేశామని అన్నారు.

## యువకుడు అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 29): యువకుడు అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ బస్ స్టాప్ దగ్గర నివసించే సుంకున వారి రాజు,అతని భావ మహారాష్ట్ర నాందేడ్ కి చెందిన సాగర్ రవి వంగల్వార్ 19 సంవత్సరాలు విద్యార్థి, వేసవి సెలవుల కోసం శ్రీరామ కాలనీలో ఉండే రాజు ఇంటికి వచ్చాడు. ఈనెల 27న సుమారు 9:30 గంటలకు రాజు భార్య సుస్మిత అనారోగ్యంతో బాధపడుతుండటంతో తన భార్యతో ఆసుపత్రికి వెళ్ళాడు. వేసవి సెలవుల కోసం వచ్చిన అతని భావ ఇంట్లో ఉన్నాడు. అదే రోజు 12:30 గంటలకు రాజు తిరిగి ఇంటికి వచ్చి చూడగా అతని ఇంటికి తాళం వేసి ఉంది, కాగా అతని బావ ఇంట్లో లేడు. అతని గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువులలో సోదాలు చేసినప్పటికీ ఫలించలేదు. కావున తగు చర్యలు తీసుకోవాలని సుంకున వారి రాజు పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఎక్సైజ్ అధికారుల దాడులు– ముగ్గురిపై కేసుల నమోదు, ఇద్దరు అరెస్టు



ఆమనగల్లు/ కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 29): ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని కడ్తాల్, ఆమనగల్లు మండలాల్లో బుధవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి అక్రమంగా నాటు సారా విక్రయిస్తున్న ముగ్గురిపై కేసులు నమోదు చేసి ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యనాథ్ చౌహన్ తెలిపారు. ఈ సందర్భంగా కడ్తాల్ మండలం నేరళ్ళకోల్‌తాండకు చెందిన మోతి, ఆమనగల్లు మండలం రాంనుంతలకు చెందిన శాంతిల నుండి నాటుసారాను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా మైసిగండి శివారులో 100 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయడం జరిగిందని సి.ఐ వివరించారు. అదే విధంగా మాడ్గుల, తలకొండపల్లి మండలాల్లో వివిధ సారా కేసుల్లో పట్టుబడిన నలుగురిని ఆయా మండలాల తహసీల్దార్‌ల ముందు బైండోవర్ చేసినట్లు సి.ఐ తెలిపారు.

## ఆమనగల్లులో గుట్కా విక్రేత అరెస్ట్



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ ( మే 29): ఆమనగల్లు పట్టణంలో తెలంగాణ ప్రభుత్వం నిషేదించిన గుట్కా, పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న కిరాణషాపు యజమాని సతీష్‌ను అరెస్ట్ చేసి 1400 రూపాయల విలువచేసే గుట్కా, పొగాకు ఉత్పత్తులను సీజ్ చేసినట్లు సి.ఐ ప్రమోద్‌కుమార్ తెలిపారు. విశ్వసణీయ సమాచారం మేరకు బుధవారం పోలీసులు సతీష్ కిరాణాషాపులో సోదాలు నిర్వహించగా ప్రభుత్వ నిషేధిత గుట్కా, పొగాకు తృత్తులు లభించడంతో సీజ్ చేసి సతీష్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు.

### జూన్ 1 నుండి నిర్వహించే బడిబాటను విజయవంతం చేయాలి : డీఈవో



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (మే 29 ): అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు అన్నారు. బుధవారం ఆమనగల్లు, మండలంలో ఆయన పర్యటించారు. అమ్మ ఆదర్శ పాఠశాలకు ఎంపికైన మండలంలోని పోలేపల్లి గ్రామంలో ఉన్న యుపిఎస్ పాఠశాలను ఆమనగల్ ఎంఈఓ సర్దార్‌నాయక్‌తో కలిసి సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద బడులను సౌకర్యవంతంగా మార్చేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. సర్కారు బడుల్లో అత్యధిక శాతం పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుతుంటారని ఈ నేపథ్యంలో కార్పొరేట్ విద్యాలయాలకు దీటుగా చదువును అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. జూన్ 1 నుంచి 11 వరకు బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామాలు పట్టణాల్లో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించి విద్యార్థులను బడులల్లోచేర్పించాలన్నారు. ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# బెట్టింగులకు అలవాటు పడి చైన్ స్నాచింగ్

**• ఇద్దరు నిందితుల రిమాండ్**



నిందితుడు చెనుమల్ల ప్రశాంత్.

ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్(మే 29) : బెట్టింగులకు అలవాటు పడి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇద్దరు నిందితులు చైన్ స్నాచింగ్ కు పాల్పడి కటకటాలపాలైన ఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోచారం ఐటీసీ ఇన్ స్పెక్టర్ రాజు వర్మ తెలిపిన ప్రకారం.. ఈ నెల 23న అన్నోజిగూడ ఫ్లైఓవర్ పై ఎన్ ఎఫ్ సీ నగర్ కు చెందిన ఎర్రి శ్రీజ ఆమె తల్లిసునీతలు పోచారం మున్సిపాలిటీ జోడిమెట్లలోని గ్రామీణ బ్యాంకుకు వెళ్లారు. వారి బ్యాంకు పని ముగించుకుని తమ యాక్టివా వాహనంపై ఇంటికి తిరిగి వస్తు అన్నోజిగూడ ఫ్లై ఓవర్ మధ్యకు చేరుకున్నారు. వారిని అక్కడినుంచి వెంబడిస్తున్న నిందితులు భూపాలపల్లి జిల్లా



నిందితుడు
దండిగన్ సాయి కమల్

కేంద్రానికి చెందిన క్యాబ్ డ్రైవర్లు చెనుమల్ల ప్రశాంత్(32) నగరంలోని నాగోల్ లో ఉంటున్నాడు, దండిగన్ సాయి కమల్(32) (పీర్జాదిగూడ)లు మోటార్ సైకిల్ వచ్చి శ్రీజ మెడలోని గోల్డ్ చైన్ లాక్కున్నారు. దింతో తల్లి కూతుర్లు కింద పడగ తీవ్ర గాయాలు అయ్యాయి. శ్రీజ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సిసి టీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించి బుధవారం అరెస్టు చేశారు నిందితులు కొంతకాలం ప్రైవేటు ఉద్యోగాలు చేసి మానేశారు. ఇటీవల క్యాబ్ డ్రైవర్ లుగా పనిచేస్తున్నారు. ఇద్దరు మిత్రులు బెట్టింగులకు అలవాటు పడి ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారు. వీటి నుండి బయటపడేందుకు చైన్ స్నాచింగ్ పాల్పడి అడ్డంగా బుక్కయ్యారు. ఈరోజు ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# ఎన్అర్ఐఎఫ్‌లో అనురాగ్ యూనివర్సిటీకి 100వ ర్యాంక్

**• అనురాగ్ సెట్ టాప్ 10వ ర్యాంక్**

**విద్యార్థులకు మెమోంటో అందచేత**

**• అనురాగ్ యూనివర్సిటీ సీఈఓ నీలిమ**

ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 29):అనురాగ్ యూనివర్సిటీ ఎన్అర్ఐఎఫ్ లో 100వ ర్యాంక్ సాధించిందని సీఈఓ నీలిమ పేర్కొన్నారు. బుధవారం ఘట కేసర్ మండలం వెంకటపూర్ గ్రామంలోని అనురాగ్ యూనివర్సిటీ లో మొదటి 10వ ర్యాంక్ వరకు విద్యార్థులకు అనురాగ్ అవార్డ్స్ సెర్మనీ జరిగింది. ఈ సందర్భంగా సీఈఓ నీలిమ మాట్లాడుతూ అనురాగ్ యూనివర్సిటీ నందు చదువుతో పాటు సమగ్రమైన అన్ని కోర్సులు, యూనివర్సిటీకి న్యాక్ గుర్తింపు ఉందన్నారు. అదేవిధంగా అనేక మంది విద్యార్థులకు ఉద్యోగాలు రావడమే కాకుండా ఉన్నతమైన చదువుల్తో కొనసాగుతూ..దేశ విదేశాల్లో ఉద్యోగాలు అభ్యసిస్తున్నారనీ పేర్కొన్నారు. రెండు సంవత్సరాలు తల్లిదండ్రులు ఏ విధంగా పిల్లల ఆలనా పాలన చూసుకున్నారో అదే విధంగా ఈ నాలుగు సంవత్సరాలు కూడా చూసుకోవడం మనందరి బాధ్యత అన్నారు. తదనంతరం యూ. బాలాజీ రిజిస్టార్ మాట్లాడుతూ విద్యార్తులు అనేక ప్రయోగాలు చేయాలని ఓటమితో క్రుంగి పోకుండా మరల ముందుకు సాగాలని అనురాగ్ యూనివర్సిటీ నందు థియరీ కన్నా ప్రాక్టికల్స్ కి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. దీన్ని అనుసరించి ప్రొఫెసర్ ముక్తా రెడ్డి మాట్లాడుతూ మెడిట్ స్కాలర్ షిప్ వచ్చినా విద్యార్థులు




శ్రద్దతో చదువుకోవాలని, 75అటెండన్స్ మైంటైన్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా అడ్మిషన్ డైరెక్టర్ మహిపాతి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ..ర్యాంక్ లు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియచేస్తూ..అనురాగ్ యూనివర్సిటీ ఫ్యామిలీలోకి అడుగు పెడ్తు నటువంటి నూతన విద్యార్థులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జి. విష్ణుమూర్తి, డిఈఏన్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీర్ ప్రొఫెసర్ నారాయణ రెడ్డి, డిఈఎన్ అగ్రికల్చర్ సైన్సస్ పాల్గొన్నారు. 10వ ర్యాంక్ లు పొందినటువంటి విద్యార్థులకు శాలువాతో సత్కరించి మెమంటో బహుకరించారు.

## మహిళా వేధింపు కేసులో జూనియర్ అసిస్టెంట్ అజయ్‌పై.. కేసు నమోదు

శామీర్ పేట,మేజర్ న్యూస్(మే,29): మహిళా వేధింపు కేసులో జూనియర్ అసిస్టెంట్ అజయ్ పై శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ డిపార్ట్మెంట్ నందు జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న అజయ్ అనే వ్యక్తి కార్యాలయంలో మరొక విభాగంలో పనిచేస్తున్న ఓ మహిళా జూనియర్ అసిస్టెంట్ తో గత కొంత కాలంగా ప్రేమించమని వెంటపడుతూ వేధిస్తున్నాడు. వేధింపులు తాళలేక ఆ మహిళ ఈనెల 25 శామీర్ పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శామీర్ పేట పోలీసులు జూనియర్ అసిస్టెంట్ అజయ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## షాబాద్ గూడాలో బ్రోకర్ల అండతో ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు

సీతాఫలమండి, మేజర్ న్యూస్:

సికింద్రాబాద్ టౌన్ ప్లానింగ్ సర్కిళ్ల పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు, పరిమితులు మించి నిర్మాణాలు, అడిగితే స్థానిక నాయకుల పేర్లు చెప్పుకోవాలి, లేకపోతే ఎమ్మెల్యే పేరు చెప్పాలి, అడిగితే రౌడీ షీటర్ల పేర్లు చెప్పాలి అంటున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు ఎవరన్నా ఇంటి నిర్మాణం కొనసాగించాలి అన్న పరిమితులను మించి నిర్మాణాలు కొనసాగించాలన్నా స్థానికంగా ఉండే చోటామోటా నాయకుల అనుమతులు తీసుకోవాలి. ఎందుకంటే ఎవరన్నా సంబంధిత అధికారులు వస్తే నేను ఎమ్మెల్యే సంబంధికుడిని అని మంత్రి పీఏలతోని ఫోన్లు చూపిస్తూ టౌన్ ప్లానింగ్ అధికారులను భయపెడుతూ వారి విధులకు ఆటంకాలు కలిగిస్తున్నారని అధి కారులు చెపుతుఆన్నరు. ఎవ రన్నా స్థానికులు ఫిర్యాదులు చేసినా చోటా మోటా గల్లీ నాయ కులతో చెప్పి వారిని భయ బ్రాంతులకు గురి చేస్తున్నారని స్థానికులు చెప్పడం విశేషం. ఇప్పటి కయినా టౌన్ ప్లానింగ్ ఉన్నతా ధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



కొడంగల్, మేజర్ న్యూస్ (మే 29): రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన కొడంగల్ మండలంలో బుధవారం రాత్రి జరిగింది. ఎస్ఐ భరత్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు తాండూర్‌కు చెందిన రేషన్ డీలర్ కోట్రికె వీరేశ్ (50) బుధవారం ద్విచక్రవాహనంపై తన భార్య సుజాతతో కలిసి నారాయణపేటకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో హైదరాబాద్–బీజాపూర్ హైవేలో చిన్ననందిగామ గేటు సమీపంలో హైదరాబాద్ నుంచి కర్నాటకకు వెళ్తు న్న మరో ద్విచక్రవాహనదారుడు ఢీకొట్టాడు. ఈ సంఘటనలో కోట్రిక వీరేశ్‌కు తీవ్ర గాయాలు కావడంతో అక్కడిక్కడే మృతి చెందగా వీరేశ్ భార్య సుజాత కాలు విరిగింది. ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ జానకి ఎంక్లేవ్ లో నెలకొన్న శ్రీ శివరామ క్షేత్ర ఆలయమునకు ఆలయ స్థల దాత యజమానులైన జానకి ఎన్క్లేవ్ సంక్షేమ సంఘం వారిచే ఆలయ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహెూత్సవ కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షురాలు రమ, ఉపాధ్యక్షులు రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జూలూరు శంకర్, కోశాధికారి గోవర్ధన్, సంయుక్త కార్యదర్శి మాధవి జోషి లతో పాటు ఆలయ సలహా సంఘం గౌరవ అధ్యక్షులుగా ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, గౌరవ సభ్యులుగా లక్ష్మారెడ్డి, ఈశ్వరయ్య, దామోదర్ రెడ్డి ,వెంకటేష్‌లు ప్రమాణ స్వీకారం చేశారు.

## ట్రైన్‌లో పోగొట్టుకున్న బ్యాగ్‌ను ప్రయానికుడికి అందజేసిన ఆర్‌పిఎఫ్ పోలీస్‌లు



వికారాబాద్,మేజర్‌న్యూస్ (మే 29): దారూర్‌కు చెందిన సాయి కిరణ్ సేడం నుండి హైదరాబాద్ కు వెళ్తున్న క్రమంలో తాండూరు రైల్వే స్టేషన్‌లో దిగాడు. అతని వద్ద ఉన్న 3 బ్యాగుల్లో రెండు బ్యాగులు తీసుకొని మరో బ్యాగ్ ట్రైన్‌లోనే మరిచారు. దీంతో అప్రమత్తమైన సాయికిరన్ ఆర్‌పిఎఫ్ సిబ్బంది నుండి సహాయం కోరాడు. సమాచారమందుకున్న ఆర్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ రమేష్ దాస్ వెంటనే వికారాబాద్ వద్ద విధులు నిర్వహిస్తున్న ఆర్పీఎఫ్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. తదనంతరం ఖి. సురేష్, కానిస్టేబుల్ 389, స్పందించి రైలు వెనుక నుండి మూడవ జనరల్ కోచ్‌లో మరచిపోయిన బ్యాగ్‌ను తీసుకున్నాడు. అందులో 10వ తరగతికి సంబంధించిన ఒరిజినల్ మార్కు షీట్లు, కుల ధృవీకరణ పత్రం మరియు ఇతర ముఖ్యమైన పత్రాలు ఉన్నట్లు గుర్తించారు. మొత్తం రూ. 17,000 విలువైన వస్తువులతో బ్యాగ్, రసీదు రసీదుతో దాని యజమానికి విధిగా సాయికిరణ్‌కు అప్పగించినట్లు తెలిపారు.

# రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి మేరీ రేఖ**



కీసర,మేజర్ న్యూస్(మే29):కీసర మండలంలో ఎవరైనా నకిలీ విత్తనాలు, ఎరువులు, నాసిరకం పురుగుల మందులను అమ్ముతూ రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి మేరీ రేఖ అన్నారు. మండల కేంద్రమైన కీసర లోని ధన లక్ష్మీ,ఓం శ్రీ సాయి ఫర్టి లైజర్ షాపులలో బుధవారం రికార్డులను పరిశీలించారు. రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలను సరఫరా చేసినా నాసిరకం ఎరువులను విక్రయించినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.రైతులు నష్టపోకుండావ్యవసాయ శాఖ అధికారులు ధ్రువీకరించిన విత్త నాలను మాత్రమేకొనుగోలు చేయాలని,వ్యాపారస్తుల నుంచి తీసుకున్న బిల్లులుజాగ్రత్తగా ఉంచుకోవాలని రైతులకు సూచించారు. విత్తనాలను ఫర్టిలైజర్ షాప్ ల యజమానులు రైతులకు నాణ్యమైన విత్త నాలను, ఎరువులను విక్ర యించాలని సూచించారు. తనిఖీలోఔట్ సోర్సింగ్ అగ్రికల్చర్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ రాజు పాల్గొన్నారు.



# క్రీడల్లో రాణించే విద్యార్థులకు ప్రభుత్వ ప్రోత్సాహం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 29): క్రీడల్లో రాణించే విద్యార్థులకు రాష్ట్రం ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం

### మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేఎల్ఆర్

ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు .కందుకూరు మండలం సాయిరెడ్డిగూడ గ్రామానికి చెందిన ఊటు ప్రేమ్ కుమార్ ఈ నెల 22 వ తేదిన మహరాష్ట్రలో నిర్వహించిన జాతీయ స్థాయిలో చిల్డ్రన్ క్యాడెట్ నేషనల్ లేవెల్ కిక్ బాక్సింగ్ 2024 పోటీలు అండర్-15 క్యాటగిరిలో ఊటు ప్రేమ్‌కుమార్, వరికుప్పల అభివర్షిత్ మెడల్స్ సాధించారు. ఈసందర్భంగా బుధవారం జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో కేఎల్‌ఆర్‌ను కలిసారు. క్రీడాకారులను తీర్చి దిద్దిన కోచ్ మల్లేష్, క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనభరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. భవిషత్‌లోఉత్తమ క్రీడాకారులుగా ఎదిగి తల్లిదంద్రులకు, గ్రామానికి, దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకరావాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సబావత్ కృష్ణా నాయక్, మాజీ ఎంపీటీసీ సరాకొండ పాండు, గ్రామ అధ్యక్షుడు గాదె కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జూన్ 1 నుండి అభయాంజనేయ ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

### ★రెండు రోజులపాటు నిర్వహించే ఉత్సవాలకు హాజరుకావాలని ఎమ్మెల్యే కసిరెడ్డికి గ్రామస్థుల వినతి

మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 29): మాడ్గుల మండలం అందుగుల గ్రామంలో జూన్ 1, 2 తేదిలలో నాభిశిల బొడ్రాయి ఉత్సవ, అభయాంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్ఫికోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు గ్రామ తాజా మాజీ సర్పంచ్ అందుగుల జయలక్ష్మిరాజు, సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్‌లు తెలిపారు. రెండు రోజులపాటు నిర్వహించే ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని శ్రీనివాస్‌రెడ్డి, గౌడ సంఘం మండల అధ్యక్షులు గౌని నర్సింహ్మాగౌడ్‌లతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆహ్వానించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్, సింగిల్‌విండో డైరెక్టర్‌లు మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తమ గ్రామంలో అభయాంజనేయస్వామి ఆలయ పునఃనిర్మాణం, బొడ్రాయి, నాభిశిల ఉత్సవాలు నిర్వహించి యేడాది పూర్తయిన సందర్భంగా గ్రామస్థులు ప్రథమ వార్ఫికోత్సవ వేడుకలను జరుపుకోనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేను ఆహ్వానించినవారిలో అందుగుల ఎంపిటిసి నేనావత్ భారతి గోపినాయక్, తాజా మాజీ వార్డుసభ్యులు రడంపల్లి రమేష్, గ్రామ నాయకులు



అందుగుల వెంకటయ్య ప్రజాపతి, దామర్ల వెంకటయ్య, అందుగుల శ్రీరాములు, మల్లేష్, తదితరులు ఉన్నట్లు తాజా మాజీ సర్పంచ్ జయలక్ష్మిరాజు, సింగిల్‌విండో డైరెక్టర్ జగన్‌గౌడ్‌లు తెలిపారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 29): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో నాలుగు కోట్ల రూపాయల నిధులతో ఖర్చు చేసి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను నిర్మిస్తున్న సంగతి తెలిసిందే అట్టి పనులను బుధవారం రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబిత ఇంద్రారెడ్డి సదర్ కాంట్రాక్టర్ కు ఫోన్ చేసి త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. అనంతరం సబితా రెడ్డి మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి కలుగుకుంట్ల చంద్రశేఖర రావు చొరవతో నియోజకవర్గంలో మొత్తం నాలుగు ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు మంజూరు కాగా అందులో రెండు మాత్రమే నిర్మాణ దశలో ఉన్నాయని ఒకటి బడంగ్పేట్ ది రెండవది తుక్కుగూడ ఒక్కొక్క ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కు నాలుగు కోట్ల రూపాయల నిధులు చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి మార్కెట్లను త్వరితగతిగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రామ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ సూర్ణ గంటి అర్జున్, కార్పొరేటర్లు పెద్దబావి శోభ ఆనంద్ రెడ్డి, భీమిడి స్వప్న జంగారెడ్డి, కోఆప్షన్ సభ్యులు నాయకులు పి. సంతోష్ కుమార్, తుక్కుగూడ మున్సిపాలిటీ భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ యోగా శిక్షణ వైపు యువతను మళ్లించాలి

### ★బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నరసింహారెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్( మే 29):వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులలో ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెరగడానికి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించడానికి యోగా వైపు విద్యార్థులను మళ్లించాలని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. కర్మన్ఘాట్ లో ఉన్న లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్లో జూన్ 1వ తేదీ నుండి పదో తేదీ వరకు గురు నిలయం ఆధ్వర్యంలో ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు యోగాలో శిక్షణ అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా అందుకు సంబంధించిన బ్రోచర్లను కార్పొరేషన్ మేయర్ పారిజాతా రెడ్డి విడుదల చేశారు. యోగ ద్వారా మానసిక ప్రశాంతత సిద్ధించడమే కాకుండా శరీరం బలంగా దృఢంగా తయారు అవుతుందని అన్నారు. పది సంవత్సరాల క్రితం తాను నేర్చుకుని యోగా



స్వాధీన ద్వారా ప్రయోజనం పొందానని ఆమె తెలిపారు. ఈ వేసవి సెలవుల్లో చిన్నారులు ఈ శిక్షణలో పాల్గొనడం ద్వారా వారిలో మానసిక వికాసం పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ గురూజీ మాట్లాడుతూ... ధ్యానం ప్రాణాయ మానాలు సూర్య నమస్కారాలు విద్యార్థులకు నేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణలో పాల్గొనదలచిన వారు9603256572 నెంబర్ లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ స్వధర్మయోగి శ్రీ ఇస్మాయిల్ గురూజీ, భూతపులి భాగ్యరాజు, దుగ్యాలను నరేందర్ రావు గురూజీ, గట్టు బాలకృష్ణ,గిరి, శ్రీనివాసు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల చెయ్యి రంజిత్‌రెడ్డిదే

### -ఓబీసీసెల్ మండల అధ్యక్షుడు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్



చేవెళ్ల,మేజర్‌న్యూస్(మే 29) :చేవెళ్ల ఎంపీగా రంజిత్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని, చేవెళ్ల చెయ్యి రంజిత్‌రెడ్డిదే అని కాంగ్రెస్ పార్టీ మండల ఓబీసీసెల్ అధ్యక్షుడు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ....ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నా దృడ సంకల్పం రంజిత్‌రెడ్డి ఉన్నారని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధే నినాదంగా ఐదేళ్ల ఎంపీగా సేవలు అందించారన్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఎంతో బలంగా ఉందని, రంజిత్‌రెడ్డికి ఏ పార్టీల నుంచి పోటీ లేదని, మరోసారి లక్షకు పైగా మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అభివృద్ధిని ప్రోత్సహిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6గ్యారంటిల పథకాల్లో నాలుగు పథకాలు అమలు చేశారని, గ్యారంటి పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని, మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి సత్తా చాటుతుందన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళల సంక్షేమ కోసం పెద్దపీట వేసిందన్నారు. ఉచితంగా మహిళలకు బస్సు ప్రయాణం ప్రారంభించడంతో పెద్ద ఎత్తున్న ఆనందపడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే బడుగు, బలహీనీ వర్గాల అభ్యున్నతి స్పష్టంగా కనబడుతుందన్నారు. రంజిత్‌రెడ్డికి ఈ ప్రాంత ప్రజలు ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఈనెల 4న రంజిత్‌రెడ్డి గెలుపుతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సంబరాలు చేసుకుంటారన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం : ఏఈ రమేష్ గౌడ్



కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 29): రాచులూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని 33 కేవీ, ఎలిమినేడు 33 కేవీ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించే పనుల కారణంగా గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ రమేష్ గౌడ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. లేమూర్,గూడూరు, రాచులూరు, గుమ్మడవె ల్లి సబ్‌స్టేషన్‌ల పరిధిలోని రైతులు, వర్తక, వాణిజ్యదారులు, వినియోగదారులకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదాన్నరు. వినియోగదారులు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.

## రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలి

### - గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం మండలాధ్యక్షులు కమలేష్ యాదవ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 29): రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణి పథకాన్ని కొనసాగించి గొల్ల కురుమలను ఆదు కోవాలని గొర్రెలు, మేకల పెంప కందారుల సంఘం మాడ్గుల మండల అధ్యక్షులు కమలేష్ యాదవ్ కోరారు. గత ప్రభుత్వ హాయంలో మాడ్గుల మండలంలో గొల్ల కురుమలు సొసైటీలు ఏర్పాటు చేసి దాదాపు 2153 మంది సభ్యులుగా ఉన్నారని తెలిపారు. లిస్ట్ - ఏ లో 1081 అర్హులు కాగా 773 మంది గొర్రెల పంపిణీ పథకం ద్వారా లబ్ధి పొందారని, అదే విధంగా లిస్ట్- బి లో 1072 అర్హులు కాగా బ్రాహ్మణపల్లి గ్రామానికి 51, నర్సంపల్లి గ్రామానికి 15 మొత్తం 66 యూనిట్లు లిస్ట్ బిలో ఇచినట్లు ఆయన వివరించారు. ఈ మేరకు బుధవారం కమలేష్‌యాదవ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ నాగిళ్ల 156 మంది, ఆర్కపల్లి 66 మంది డిడి లు కట్టినప్పటికి నేటికి గొర్రెల పంపిణీ కాలేదని తెలిపారు. గొల్లకురుమలు ప్రభుత్వానికి చెల్లించిన డీడీలను గొర్లకాపరులకు వాపస్ చేస్తున్నట్లు వదంతులు వెలువడుతున్నాయని, ఇట్టి విషయంలో ప్రభుత్వం స్పష్టతనివ్వాలని కమలేష్‌యాదవ్ కోరారు.

## కబ్జాకు గురైన భూదాన భూములను స్వాధీనం చేసుకోవాలి

### - ఆర్ శంకర్ నాయక్ డిమాండ్



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్(29) :అన్యాక్రాంతమైన భూదాన భూములను స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర సర్వోదయ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ శంకర్ నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బుధవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామంలో జనార్ష రియల్ ఎస్టేట్ సంస్థ సర్వేనెంబర్ 392 నుండి 404 వరకు గల సర్వే నెంబర్ లోని సుమారు 200 ఎకరాలు అక్రమంగా కబ్జాకు గురైనట్లు తెలిపారు. అలాగే బొంగులూరు రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 14 లో ఐదు ఎకరాలు భూదాన భూమి అక్రమంగా కబ్జాకు గురైనట్లు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే కబ్జాకు గురైన భూములపై సమగ్ర విచారణ జరిపి స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# పచ్చి రొట్ట పైర్ల వినియోగం

- చేనుకు చేవ – రైతుకు లాభం
- జిల్లాలో కొనసాగుతున్న పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ.
- ఇప్పటి వరకు 291 క్వింటాళ్ల పంపిణీ
- ఇంకా అవసరమైన మేరకు సరఫరాకు సిద్ధం
- జిల్లాలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి మేరీ రేఖ



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి మేరీ రేఖ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 29)ః పచ్చి రొట్ట చేనుకు ఎంతో లాభదాయకమని జిల్లాలోని రైతులు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పై విత్తనాలు తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి మేరీ రేఖ అన్నారు.బుధవారం కీసర లోని వ్యవసాయ శాఖ విత్తనాల నిల్వ గోదాం లో



పచ్చి రొట్ట విత్తనాల స్టాక్ ను పరిశీలిస్తున్న దృశ్యం

విత్తనాలను తనిఖీ చేసి పరిశీలించారు.రైతులకు విత్తనాల వినియోగం పై మండల వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు.తనిఖీ సమయంలో విత్తన కేంద్రంలో మండల డిప్యూటీ వ్యవసాయ అధికారిణి



అందుబాటులో ఉన్న పచ్చి రొట్ట విత్తనాలు

వందన,సిబ్బంది రాజు,నరహరి ఉన్నారు.

**గత మూడు సంవత్సరాలలో జిల్లాలో వినియోగమైన పచ్చి రొట్ట విత్తనాలు:**

మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో వ్యవసాయ శాఖ 2024 సంవత్సరంలో జనుము, జీలుగు,పిల్లి పెసర,పెసర, అలసంద లాంటి పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు సబ్సిడీ ధరపై అందజేస్తోంది. అందులో, భాగంగా ఈ సారి 347 క్వింటాళ్ల పచ్చి రొట్ట విత్తనాలను పి.ఏ.సీ.ఎస్, ఎఫ్.ఏ.సి.ఎస్ ల ద్వారా రైతులకు అందించాలని నిర్ణయించి, ఇప్పటి వరకు 291 క్వింటాలను పంపిణీ చేసింది. ఇంకా, 56 క్వింటాళ్లను అందుబాటులో ఉన్నాయి. వ్యవసాయ శాఖ ప్రతి వానకాలం రైతులకు రాయితీ పై పచ్చి రొట్ట విత్తనాలు అందజేస్తున్న విషయం తెలిసిందే.. అందులో భాగంగా, ఈ సంవత్సరం గత సంవత్సరం కన్నా ఎక్కువ విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచింది. గత మూడు సంవత్సరాలలో జిల్లాలో రైతులు వినియోగించుకున్న పచ్చి రొట్ట విత్తనాల వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలో 2021– 22 లో 325 క్వింటాళ్లు అందుబాటులో ఉంచగా – 243 క్వింటాళ్లు కొనుగోలు చేశారు. అలాగే, 2022 – 23 లో 398 క్వింటాళ్లు అందుబాటులో ఉండగా 356 క్వింటాళ్లు మాత్రమే రె?తులు కొనుగోలు చేశారు. అదేవిధంగా, 2023 – 24లో 300 కింటాళ్ళు అందుబాటులో ఉంచగా 241 క్వింటాళ్లను మాత్రమే రైతులు వినియోగించుకున్నారు. ఇక ఈ సంవత్సరం 2024 లో 347 క్వింటాళ్లు అందుబాటులో ఉంచగా ఇప్పటికే 291 క్వింటాళ్లు రైతులు కొనుగోలు చేశారు. ఇంకా 56 క్వింటాళ్ల విత్తనాల స్టాకు అందుబాటులో ఉన్నాయి.ఇంకా అవసరమైన మేరకు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది.

**పచ్చి రొట్ట పైరుకు ఎంతో లాభదాయకం**

**: జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి మేరీ రేఖ**

రైతులు పచ్చి రొట్ట విత్తనాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని మేడ్చల్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి మేరీ రేఖ సూచించారు. ఇంకా ఎక్కువ విత్తనాలు కావాల్సినా కూడా సరఫరా చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పచ్చి రొట్ట పైర్లకు వినియోగం ఎంతో లాభదాయకమని ఆమె అన్నారు. జిల్లాలోని రైతులు ప్రభుత్వం అందించే సబ్సిడీ ని చక్కగా సద్వినియోగం చేసుకొని విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని మేడ్చల్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి మేరీ రేఖ కోరారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలి

- ప్రత్యేక అధికారులు ప్రతి రోజు 3,4 పాఠశాలలు సందర్శించి నివేదిక సమర్పించాలి
- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మే 29)ః అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని, ప్రత్యేక అధికారులు ప్రతి రోజు 3,4 పాఠశాలలు సందర్శించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులకు ఆదేశించారు. బుధవారం టేలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు చేపట్టకముందు, పనులు చేపట్టిన తర్వాత పాఠశాల ఫోటోలు పంపాలన్నారు. పాఠశాలల ప్రారంభం రోజున బెలూన్స్ పెట్టి పాఠశాలలను అందంగా తీర్చిదిద్దాలని, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన త్రాగు నీరు ,మైనర్, మెజర్ రిపేర్స్, టాయిలెట్స్, విద్యుదీకరణ, టాయిలెట్స్ ఏర్పాటు పనుల పురోగతి, బడిబాట, టెస్ట్ బుక్స్,నోట్ బుక్స్, యూనిఫామ్ తదితర అంశాలపై మాట్లాడారు .ప్రభుత్వ పాఠశాలల్లో సమూలమైన మార్పులు తెచ్చేందుకు చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల లలో చేపట్టిన పనులను లక్ష్యం నిర్దేశించుకుని జూన్ 10 లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనలో భాగంగా పాఠశాల లో చేపట్టిన త్రాగునీరు, టాయిలెట్స్, మైనర్ మేజర్ రిపేర్లు, బాలికల కోసం టాయిలెట్స్, విద్యుద్దీకరణ పనులు ఇప్పటివరకు ఎన్ని పూర్తయినవి, ఇంకా ఎన్ని చేపట్టవలసి ఉన్నవి, ఎప్పటిలోగా పూర్తి చేస్తారని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రణాళిక రూపొందించుకొని పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. జూన్ 3 నుండి పెద్ద ఎత్తున బడి బాట కార్యక్రమం చేపట్టాలని ముఖ్యంగా బడి ఈడు పిల్లలు బడిబాట పట్టేలా ప్రధానోపాధ్యాయులు చూడాలన్నారు. మండల స్తాయి లో ఏం పి డి ఓ లు , ఏం ఇ ఓ లు, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్లు ,అంగన్వాడి సూఫర్వైసర్లు, ఏ పి ఏం లు, సిసిలు, మండల ప్రత్యేక అధికారులు రెండు రోజులు సమావేశాలు ఏర్పాటు చేసుకొని ప్రణాళిక ప్రకారం బడి ఈడు పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద ఎత్తున చేరేటట్లు ఏం ఇ ఓ లు, ప్రదానోపద్యాయులు చూడాలన్నారు. అదేవిదంగా మున్సిపల్ పరిదిలో మున్సిపల్ కమిషనర్లు, మెప్మా సిబంది చూడాలన్నారు. గ్రామ స్తాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. డ్రాప్ అవుట్ లేకుండా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలల ప్రారంభం రోజున బెలూన్స్ పెట్టి పాఠశాలలను అందంగా తీర్చిదిద్దాలని,టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ జరగాలని ఆదేశించారు.ఈ టేలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్ డిఈఓ,జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్‌లు, ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

- ఎంపి అభ్యర్థులందరూ కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు రేపు సాయంత్రం లోగా అందజేయాలి
- సహాయ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు




సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డిఓ శ్రీనివాస్ రావు

తాండూరు, మేజర్‌న్యూస్ (మే 29)ః లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ – 2024 కు ఎన్నికల సిబ్బంది అందరూ సిద్ధంగా ఉండాలని ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని సహాయ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం కౌంటింగ్ చేపట్టాలని సూచించచారు. జూన్ 4 నాడు ఉదయం 5 గంటల లోగా కౌంటింగ్ సిబ్బంది అందరూ చేవెళ్లలోని కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఎం.పి.గా పోటీ చేయుచున్న 43 మంది అభ్యర్థులు అందరూ 56 తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించిన కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు రేపు సాయంత్రం 5.00 గంటల లోగా సమర్పించాలని తెలిపారు. అట్టి ఏజెంట్ల వివరాలు పోలీస్ శాఖకు పంపి తగు నివేదిక తీసుకొని ఐడి కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆ కార్యక్రమంలో తహసిల్దార్‌లు మునిరుద్దీన్, కిషన్, వెంకటేష్, మాస్టర్ ట్రైనర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కంటి వైద్య శిబిరం విజయవంతం



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 29)ః కుల్కచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఉచిత కంటి శిబిరం విజయవంతం అయిందని కమ్యూనిటీ హెల్త్ అధికారి చంద్రప్రకాష్, ఆప్తాల్మిక్ అధికారి జవహర్ అన్నారు. బుధవారం జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 25 మందికి కంటి పరీక్షలు చేయగా అందులో 15 మంది శుక్లాల వ్యాధితో బాధపడుతున్నటు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం హైదరాబాద్ లోని బాలానగర్ కంటి ఆసుపత్రికి పంపడం జరిగిందని చెప్పారు. ఆపరేషన్ చేసిన తరువాత 3 రోజులు ఉంచుకొని ఉచిత వసతి భోజనము సదుపాయాలతో పాటు కంటికి సంభందించిన మందులు ఇచ్చి ఆసుపత్రి వాహనంలోనే కుల్కచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేర్చడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది నవీన్, సిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# బావి పూడిక పనులు త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలి

- ఆర్డబ్ల్యూఎస్ డీఈ సుబ్రహ్మణ్యం



బావి పూడిక పనులు పరిశీలిస్తున్న ఆర్డబ్ల్యూఎస్ డీఈ

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 29)ః బావి పూడికా పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆర్డబ్ల్యూఎస్ డిఈ సుబ్రహ్మణ్యం అన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలోనీ పట్లోళ్లకుంట సమీపంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జరుగుతున్న బావి పూడిక పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల నీటి అవసరాల నిమిత్తం జరుగుతున్న బావి పూడిక పనులు త్వరగా పూర్తిచేసి గ్రామ ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ ఆనందం, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ క్రీడలో గెలుపు ఓటమి సహజం

▸▸కార్యకర్తల బలమే భారతీయ జనతా పార్టీకి బలగం ▸▸మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందేల శ్రీరాములు యాదవ్



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 29):భారతీయ జనతా పార్టీకి నాటి నుంచి నేటి వరకు కార్యకర్తల బలమే పెద్ద అండగా నిలుస్తుందని మహేశ్వరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి అందేల శ్రీరాములు యాదవ్ అన్నారు. బుధవారం హర్షగూడకు చెందిన బిఆర్ఎస్ నాయకులు మాజీ యువజన సంఘం అధ్యక్షులు విజయకుమార్ పవార్ బిజెపి నాయకులు రవి నాయక్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. మహేశ్వరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో శ్రీరాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ సమాజాన్ని నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయ్యిందని అన్నారు. భారతీయ జనతా పార్టీ మతతత్వ పార్టీ అయితే ఎం ఐ ఎం ముస్లిం లీగ్ పార్టీతో దోస్తీ కేరళ పుస్తకావిష్కరణలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి ఎలా సెక్యులర్ అవుతారని ప్రశ్నించారు. చేవెళ్ల పార్లమెంట్ కె వి ఆర్ ఘనవిజయం తధ్యం అన్న అందేల, భారత రాష్ట్ర సమితి మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి కేవలం తన ఉనికి కోసం పోరాటం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో హర్ష గూడ కు చెందిన బిజెపి, బి ఆర్ ఎస్ నాయకులు నాదర్గుల్ బిజెపి కార్యాలయంలో కాషాయం జెండా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.

## ట్రంక్ లైన్ పనులను పర్యవేక్షించిన సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 29): బుధవారం మంత్రాల చెరువు ట్రంక్ లైన్ పనులను పర్యవేక్షించిన మాజీ మంత్రి సబితా రెడ్డి.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంత్రాల చెరువు వద్ద ట్రంకు లైన్ పనులను మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పర్యవేక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గ దీప్లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేటర్లు పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, కార్యకర్తలు కాలనీవాసులు కార్పొరేషన్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సానిటేషన్ సిబ్బంది గాయపడటంతో పరామర్శించిన మేయర్ లతా ప్రేమ్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 29) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని సానిటేషన్ సిబ్బందికి అండగా ఉంటామని కార్పోరేషన్ మేయర్ లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. బుధవారం కార్పోరేషన్ పరిధిలోని యాదవమిత్ర కాలనీ కమాన్ వద్ద విధి నిర్వాహణలో జవాన్ నరేందర్ ద్విచక్ర వాహనంపై అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యాడు. దీంతో చేతికి గాయమైంది. విషయం తెలుసుకున్న మేయర్, నరేందర్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా మేయర్ నరేందర్ రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందించి ఆదుకున్నారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్ సిబ్బందికి అండగా ఉంటామని అన్నారు. వారు కూడా విధి నిర్వాహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇలాంటి ప్రమాదాల భారీ పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నరేష్, మున్సిపల్ జవాన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొర్ల కాపరి పద్మ అనే మహిళను వెంబడించి కొట్టి గాయపరిచిన పాస్టర్ దేవ సహాయం

★మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 29):ఈనెల 24వ తేదీ సాయంత్రం 6:00 ప్రాంతంలో గుర్రం గూడలో తన గొర్రెలు మేకలను మేపుతుండగా పాస్టర్ దేవసహాయం తనతో గొడవ పడడంతో అసభ్య పదజాలంతో దూషించి మేకలను గొర్రెలను గాయపరిచాడని తనపై దాడికి ప్రయత్నిస్తుంటే ఎదురుగా ఉన్న ఇంట్లోకి పరిగెత్తడంతో తనను వెంబడించి ఇంట్లోకి తెరపడి తనను చీపిరితో విపరీతంగా కొట్టి గాయపర్తి తన కుక్కతో కనిపించిన పాస్టర్ దేవ సహాయం గురించి పద్మ ఫిర్యాదు చేసింది. సీసీ ఫుటేజీ లో ఉన్న వీడియోల ఆధారంగా బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసి పాస్టర్ దేవసహాయాన్ని కఠినంగా శిక్షించాలని ఆమె కోరారు. పాస్టర్ దేవ సహాయం పై 448, 324, 56,59 కేసు నమోదు చేసినట్లు మీర్పేట్ పోలీసులు తెలిపారు.

## చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయం

-400సీట్లతో దేశంలో మళ్లి బీజేపీదే అధికారం

-మూడోసారి దేశానికి మోడీయే ప్రధాని

- బీజేపీ జిల్లా నాయకులు కుంచం శ్రీనివాస్



చేవెళ్ల,మేజర్‌న్యూస్(మే 29) :పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బీజేపీ ఎగరడం ఖాయమని బీజేపీ జిల్లా నాయకులు కుంచం శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ.... చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని, మూడోసారి దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఘనత బీజేపీకి, నరేంద్రమోడీకే దక్కిందన్నారు. ప్రపంచంలో ఐదో సంపన్న దేశంగా భారత దేశాన్ని ఉంచిన ఘనత ప్రధాని మోడీది అని అన్నారు.తెలంగాణలో బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు చరమగీతం పాడారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కరెంట్ కోతలతో పాటు కరువు వచ్చిందన్నారు. దేశానికి నరేంద్రమోడీ పాలన శ్రీరామరక్ష అని, మోడీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. దేశ రక్షణ, ప్రజల భద్రత విషయంలో మోడీ తీసుకున్న నిర్ణయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శం అన్నారు. తెలంగాణను అప్పుడు కేసీఆర్ కుటుంబం దోచుకుంటే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకునేందుకు ప్రయత్నిస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లతో దేశంలో మళ్లి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## ఘనంగా టీ పి ఆర్ క్రికెట్ అకాడమీ ఐదవ వార్షికోత్సవం



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 29):మీర్పేట్లోని టి పి ఆర్ అకాడమీ 5వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ క్రికెటర్ కె. ఎస్.భరత్, డి సి పి శ్రీనివాసులు, కోచ్ రమాకాంత్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి తీగల జనార్దన్ రెడ్డి కార్పొరేటర్ అక్కి మాధవి ఈశ్వర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కే ఎస్ భరత్ మాట్లాడుతూ... ప్రపంచంలోనే క్రికెట్ కు మంచి ఆదరణ ఉందని తెలిపారు. క్రికెటర్ కావాలి అంటే దాదాపు 8 గంటలకు పైగా ప్రాక్టీస్ చేయాలని పేర్కొన్నారు. క్రికెట్లో ప్రతిభ కనబరిచిన వారికి మంచి భవిష్యత్తు ఉందని అన్నారు. చదువుపై దృష్టి పెట్టాలని తెలిపారు, సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను పక్కన పెట్టి తన ఆటను ఆడాలని చెప్పారు. డి సి పి శ్రీనివాసులు మాట్లాడుతూ.... క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. విజయం సాధించేంత వరకు పట్టు వదలను విక్రమార్కుల్లా సాధన చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆపుతులను అలరించాయి కార్యక్రమంలో అకాడమీ మేనేజర్ ఈశ్వర్ గౌడ్, అభిమానులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రారం లో ముగిసిన గ్రామ స్థాయి పోటీలు

- ప్రథమ బహుమతి 10వేలు - ద్వితీయ బహుమతి 5వేల - క్రికెట్ కిట్లు పంపిణీ



షాబాద్ మేజర్ న్యూస్ : షాబాద్ మండల కేంద్రంలో ని రుద్రారం గ్రామంలో గత మూడు రోజుల నుండి యువతను శారీరక,మానసిక ఆరోగ్యానికి ఉపయోగపడే క్రీడా పోటీలను రుద్రారం గ్రామానికి చెందిన కావలి మాణిక్యం ఆధ్వర్యంలో నిర్వహించారు.క్రీడల వల్ల మానసిక ఆరోగ్యం,శారీరక దృఢత్వనికి ఉపాయోగపడతాయని అన్నారు.క్రికెట్ పోటీల్లో మొదటి బహుమతి శివాజీ టీం 10 వేల నగదు, షీల్డ్, రెండవ బహుమతి సర్దార్ వల్లభాయ్ పటేల్ టీం 5 వేల నగదు,షీల్డ్ ప్రదానం చేశారు.అనంతరం క్రిడాలని ప్రోత్సహించాలని క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ జట్ల ఆటగాళ్ళు, గ్రామ స్తులు పాల్గొన్నారు.

## పనులను వేగవంతంగా చెయ్యాలి

★మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 29): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంత్రాల చెరువును మాజీ మంత్రి మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంత్రాల చెరువులో అసంపూర్తిగా ఉన్న పనులను, వాకింగ్ ట్రాక్ పనులను, ఎస్ ఎన్ డి పి నాలా పనులను, చెరువును మంచి చెట్లతో సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులను శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు. వారి వెంట మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎం దుర్గా దీప్లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మోడల్ బాలకృష్ణ, కార్పొరేటర్ సిద్దాల లావణ్య బీరప్ప, సిద్దాల పద్మ అంజయ్య, నగరపాలక సంస్థ అధికారులు, ఎస్సీ ఆంజనేయ ప్రసాద్ డి ఈ ఈ వెంకన్న, ఏ ఈ ఈ శ్రీనివాసులు, నాయకులు శీను నాయక్, ఇరిగేషన్ శాఖ అధికారులు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి ఎమ్ ఎల్ ఆర్ కాలనీవాసులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# అనుమతులు లేని ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి

● జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన సిపిఎం నాయకులు



కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న సిపిఎం నాయకులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మే 29)ః వికారాబాద్ జిల్లాలో అనుమతులు లేకుండా కనీస సౌకర్యాలు లేకుండా ఫేక్ సర్టిఫికెట్‌లతో దవాఖానలు క్లినిక్‌లు, ఫేక్ ఆర్‌ఎంపి క్లినిక్ లు నిర్వహిస్తున్న మాఫియాపై కఠినచర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, జిల్లా నాయకులు సుదర్శన్ శ్రీను నాయక్, రాజులు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్‌కు సిపిఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లాలోని మండలలో గ్రామాల్లో అనుమతులు లేకుండా ఆర్‌ఎంపి క్లినికులు దవాఖానలు నడుపుతూ పేద ప్రజల ప్రాణాలు తీస్తున్న డాక్టర్స్ పై దవాఖానా యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. క్లినిక్ లలో ఫాస్ట్ ఎడ్ చెయ్యకుండానే అపరేశండ్లు, డెలివరీకి అవసరం లేని చికిత్స చేస్తున్న ధవాఖనలపై చర్యలు తీసుకోవాలన్నారు. పరిగి బాలాజీ, ఇతర దవాఖానలో, వికారాబాద్ గాయత్రి మెడిక్యూర్ ఇతర దవాఖానలలో ఈ మధ్యన అనేకమంది పేదలకు చికిత్సా సక్రమంగా చెయ్యక డబ్బుల కోసం కక్కుర్తి హైదరాబాద్ పంపకుండా అరకొర సౌకర్యాలతో వైద్యంతో పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్నరన్నారు. కొంతమంది ప్రభుత్వ డాక్టర్లు డ్యూటీలో ఉండకుండా ప్రైవేటు క్లినిక్ లో నడిపిస్తూ పేదల దగ్గర డబ్బులు దండుకుంటున్నారన్నారు. ఆర్‌ఎంపి డాక్టర్లు అన్ని రకాల వైద్యాలు చేస్తున్నారని వికారాబాద్ ధరూర్ పరిగి కొట్పల్లి లో అన్నిరకాల వైద్యాలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, జిల్లా నాయకులు సుదర్శన శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత గుట్కా ప్యాకెట్లు స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్లు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 29)ః ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపారు. వివరాల ప్రకారం.. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలో నిషేధిత గుట్కా ప్యాకెట్లు అమ్ముతున్నారని సమాచారంతో సిబ్బందితో కలిసి సోదాలు నిర్వహించగా మహమ్మద్ ఫయాజ్ తన పాన్ షాప్ లో ప్రభుత్వం నిషేధించిన గుట్కా ప్యాకెట్లు లభ్యమవడంతో సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సుమారు వాటి విలువ 15 వందల వరకు ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# విజ్ఞాన్ వేదాంత్ కళాశాలను సీజ్ చేయాలి

● ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి డిమాండ్
● డి.ఐ.ఈ.వో కు వినతి పత్రం అందజేత






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 29)ః ఇంటర్ బోర్డ్ ను మోసం చేస్తున్న విజ్ఞాన్ వేదాంత్ కళాశాలను సీజ్ చేసి, యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా సమితి డిమాండ్ చేసింది. బుధవారం ఈ మేరకు ఇంటర్ బోర్డు అధికారి కిషన్ కు వినతి పత్రాన్ని అందజేశింది. అనంతరం ఏ. ఐ. వై. ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ లు సంయుక్తంగా విలేఖరులతో మాట్లాడుతూ... 2024-25 విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే కార్పొరేట్ కళాశాలల ఆగడాలు మితిమీరి పోయాయని ధ్వజమెత్తారు. ఇంటర్మీడియట్ బోర్డ్ ను, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసం చేయడంలో కార్పొరేట్ కళాశాలలు కొత్త పంథాను ఎంచుకున్నాయని విమర్శించారు. పూర్తి స్థాయి అఫిలియేషన్ పొందకుండానే బిల్డింగ్ లు తీసుకోవడం, అరకొర సదుపాయాలు కల్పించడం, లక్షల రూపాయల ఫీజులు వసూలు చేసి అడ్మిషన్లు నిర్వహించడం, అర్హత లేని బోధనా సిబ్బందితో పాఠాలు చెప్పడం ద్వారా విద్యార్థులను మోసం చేస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటర్ బోర్డ్ అధికారులు తక్షణమే విజ్ఞాన్ కళాశాలను సీజ్ చేసి, విద్యార్థులు కళాశాల యాజమాన్యం కు చెల్లించిన ఫీజులను వాపసు ఇప్పించాలని ఏఐవైఎఫ్ నాయకులు డి.ఐ.ఈ.వో కిషన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్, మురళి, కిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెల్లాపూర్ గ్రామంలో భక్త సిరియాల వీధి నాటకం ప్రారంభం



వీధి నాటకం

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మే 29)ః మండలం లోని చెల్లపూర్ గ్రామం లో భక్త సీరియల విదినాటకం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పటేల్ విజయ్ కుమార్ రైతు సమన్వయ మాజీ జిల్లా మెంబర్ ఏ మల్లేశం మాజీ జడ్పిటిసి వెంకటమ్మ పకిరప్ప చింతకాయల పెద్ద రాములు సాలె నాగప్ప యు నర్సింలు యు దేవేందర్ ఏబీఎన్ రిపోర్టర్ హన్మంతు సూర్య రిపోర్టర్ శ్యాంసుందర్ కొత్తింటి హన్మంతు శివానోళ్ల పెద్ద పకిరప్ప శివానోళ్ల భాస్కర్ ఎం. రాఘవేందర్ మాల రాములు మాల వెంకటప్ప కోలుముల రాజు గారిసేటి చిన్న వెంకటప్ప గడ్డం అంజి మరియు చెన్నకేశవ స్వామి అట పిల్లలు మరియు గురు భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

● కొడంగల్ ఎస్ఐ భరత్‌రెడ్డి



వాహన తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్ఐ భరత్‌రెడ్డి, పోలీసు సిబ్బంది

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 29): వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కొడంగల్ ఎస్ఐ భరత్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి అంబేడ్కర్ చౌరస్తాలో పోలీసు సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనం నడిపే సమయంలో హెల్మెట్, సీటు బెల్టును తప్పనిసరిగా ఉపయోగించాలని, అవి మన ప్రాణాలను కాపాడతాయన్నారు. అతివేగం ఎంతో ప్రమాదకరమని, నిర్ణీత వేగంతోనే వాహనాలను నడపాలని సూచించారు. మైనర్‌లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం అవుతుందన్నారు. వాహనాలను ఇష్టానుసారంగా పార్కింగ్ చేయరాదని, ఇతర వాహనాలకు ఆటంకం కలిగిస్తే జరిమానా విధిస్తామన్నారు. వాహనాలకు నెంబరు ప్లేట్ లేకపోతే సదరు వాహనాలను క్రైమ్ చేయడానికి వాడుతున్నారని గుర్తించాల్సి వస్తుందన్నారు. రోడ్డుపై ప్రయాణించే సమయంలో వాహనాలకు సంబంధించిన అన్నీ పత్రాలను కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఐదు నెలల్లోనే విత్తనాల కోసం రైతులను

# క్యూలైన్‌లో నిలబెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

● కాంగ్రెస్ పాలనలో రైతులు హరిగోశ ● తెలంగాణ ప్రజలు కోరుకున్నది ఇలాంటి మార్పునేనా ● రైతులను ఇబ్బంది పెట్టిన ఏ ప్రభుత్వమైన మనుగడ లేకుండా పోయింది ● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ ఎంపిపి సుదర్శన్ రెడ్డి



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 29): మార్పు రావాలి అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తన పరిపాలనా వైఫల్యాల వల్ల కేవలం ఐదు నెలల వ్యవధిలోనే విత్తనాల కోసం రైతులను క్యూలైన్ లో నిలబెట్టి వర్షాకాల సీజన్ మొదలయ్యే సమయంలో రైతులు తమ విలువైన సమయాన్ని విత్తనాల కొరకు లైన్లలో నిలబడే దుస్థితికి దిగజార్చడం సిగ్గుచేటు అని, ఇదే విషయంపై నిలదీసిన రైతులపై పోలీసులతో లాఠీ చార్జ్ జరపడం హేయనీయం అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఒకవైపు పండిన ధాన్యం కొనుగోలు చేయకుండా మిల్లర్లతో కుమ్మక్కయ్యి రైతుల కష్టాన్ని దళారులతో దోచుకుతినడం తెలంగాణ ప్రజలు కోరుకున్నది ఇలాంటి మార్పునేనా సీఎం అని ప్రశ్నించారు,గడిచిన పదేండ్లలో కేసీఆర్ కారణంగా రైతులు తిప్పలు పడ్డ రైతుల పరిస్థితి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వల్ల పెనం మీద నుండి పొయ్యిలో పడింది అని తెలంగాణ రైతన్నలకు నాటి బీఆర్ఎస్ లో ఉన్న కష్టాలే నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నాయని వచ్చిన ఐదు నెలల్లోనే పాత రోజులు తెచ్చారు మీకు రైతులు బుద్ధి చెప్పడం ఖాయం బుద్ధిచెప్పడం ఖాయం అని ఆయన దుయ్యబట్టారు.

# వృధాగా పోతున్న త్రాగునీరు

● పట్టించుకోని అధికారులు



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మే 29)ః వేసవికాలంలో మంచినీటికి అలమటిస్తున్న ప్రజలు కానీ తాండూరు మండలం చంద్రవంచ గ్రామంలో వాటర్ ట్యాంక్ నుండి మంచినీటిని వృధాగా వదులుతున్న పలుమార్లు పంచాయతీ సెక్రెటరీ ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. ప్రతి రోజుల వాటర్ ట్యాంక్ నిండి నీరు వృధాగా పోతున్నాయని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఇప్పటికైన గ్రామ సెక్రటరీ, ప్రత్యేక అధికారి స్పందించి నీరు వృధా పోకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రభుత్వ నిషేధిత గుట్కాలు పట్టివేత



తనిఖీ చేస్తున్న పోలీస్‌లు

దోమ, మేజర్‌న్యూస్ (మే 29)ః ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత గుట్కాలు అమ్ముతున్నారనే సమాచారం మేరకు దోమ మండల కేంద్రంలో అన్ని కిరాణా, పాన్ షాప్ లలో సోదలు చేయగా, 2 కిరాణా షాపుల్లో ఒక పాన్ షాప్ లో ప్రభుత్వ నిషేధిత గుట్కాల ప్యాకెట్లు లభ్యం కావడంతో వారిపై నమోదు చేయడం జరిగిందని దోమ ఎస్ ఐ ఆనంద్ కుమార్ తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత గుట్కాలు అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలి

● నాణ్యమైన విత్తనాలతోనే మంచి పంట దిగుబడులు వస్తాయి ● జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మే 29): జిల్లాలో రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసి తమ పొలంలో నాటినప్పుడే మంచి పంట దిగుబడులు వస్తాయని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం ఐడిఓసి సమావేశం హాలు నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతు జిల్లాలో వానాకాలం నకిలీ విత్తనాలు కొని రైతులు నష్ట పోకుండా వ్యవసాయ అధికారులు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని, సీడ్ పత్తి విత్తనాల కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, వ్యవసాయ శాఖ గుర్తింపు పొందిన డీలర్ల దగ్గరే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. విడిగా ఉన్న సంచుల్లోని విత్తనాలను కొనుగోలు చేయరాదని, సంబంధిత కంపెనీ లేబుల్ ఉన్న ప్యాకెట్లను కొనాలని తెలిపారు. కొనుగోలు చేసిన విత్తనాల ఖాళీ ప్యాకెట్లను, బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకుంటే ఒకవేళ నకిలీ విత్తనాల కారణంగా దిగుబడి రానప్పుడు సంబంధిత డీలర్లపై చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. నకిలీ విత్తనాలు అమ్మే వారి గురించి రైతులు, ఇతర పౌరులు ఎవరైనా సరే సమాచారం ఇస్తే వ్యవసాయ శాఖ, టాస్క్ ఫోర్స్ యంత్రాంగం సహాయంతో వారిపై చర్యలు తీసుకుంటామని, అందుకే ముందు జాగ్రత్తగా విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వ్యవసాయ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహినీచాలని అన్నారు.జిల్లాలోని అన్ని గ్రామాల్లో రైతులకు విత్తనాల కొనుగోలు, ఇతర అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా మండలం వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్ పి కోటి రెడ్డి మాట్లాడుతూ రైతులకు సమావేశాలు ఏర్పాటు చేసి విత్తనాల కొనుగోలు పై రైతులకు పూర్తి అవగాహనా కల్పించాలని,టాస్క్ పోర్స్ టీముల సమన్వయ తో ముందుకు వెళ్లాలని అన్నారు. రైతులా దగ్గరకు వెళ్లి ఏ కంపెనీ విత్తనాలు కొన్నారని వివరాలు అడిగి తెలుసుకోవాలన్నారు. ఎన్పోర్సు మెంట్ ప్రోగ్రామ్స్ జరగాలన్నారు. చెక్ పోస్టల దగ్గర చెకింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వ్యవసాయ అధికారులు, పోలీస్ శాఖా సమన్వయము తో పని చేయాలనీ సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, ఆర్ డి ఓలు వాసు చంద్ర, శ్రీనివాస్, ఏడిఏలు, ఏఓలు, పోలీస్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు

## పత్తి విత్తనాలకు ఎలాంటి కొరత లేదు

● రైతులు ఆందోళన చెందవద్దు

● నకిలీ విత్తనాలు విక్రయిస్తే పిడి యాక్టనమోదు చేస్తాం

● జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి హెచ్చరిక



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మే 29): మన జిల్లాలో ఈ వానాకాలంలో ప్రత్తి 2,63,500 ఎకరాలలో సాగు అవుతుందని అంచనా వేయడమైనదని, 2,63,500 ఎకరాల ప్రత్తి సాగుబడికి 5,45,000 ప్రత్తి విత్తనాల ప్యాకెట్లు అవసరమగును 2,58,500 ప్యాకెట్లు జిల్లాలో నిల్వ ఉండగా 17,500 ప్యాకెట్లు విక్రయం జరిగింది. ప్రత్తి విత్తనాలకు ఎటువంటి కొరత లేదని రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్తి విత్తనాల నిల్వలపై మరియు వివిద కంపనీలకు చెందిన ఃఉ ఎఎ హైబ్రిడ్ రకం మీద వ్యవసాయ శాఖ గ్రామాల వారిగా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఃఉ ఎఎ రకం ఏ కంపనీదైనను సరియైన యాజమాన్య పద్ధతులు తగిన సమయంలో సరియైన పద్ధతిలో విత్తుకోవటం, కలుపు నివారించు కోవటం, చీడపిడలు ఆశించకుండా తగిన మందులను పిచికారి చేయటం వంటివి పాటిస్తే ఒక్కటే విధమైన దిగుబడి వస్తున్నదని తెలిపారు. రైతులు అపోహ చెందకుండా ఃఉ ఎఎ రకం ఏ కంపని దైనను సాగు చేసుకోవలసిందిగా కోరారు.

## తాండూరు పోలీస్‌లపై తక్షణ చర్యలు తీసుకోవాలి

● తమ తప్పులను కప్పి పుచ్చుకుంటున్న పోలీస్‌లు

● మానవ హక్కుల కమిషన్‌కు పిర్యాదు చేసిన ప్రజాసంఘాలు



మానవ హక్కుల కమిషన్‌కు పిర్యాదు చేసిన ప్రజాసంఘాలు

తాండూరు మేజర్‌న్యూస్ (మే 29): తాండూర్ స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చిన పిడిఎస్‌యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ పై ఈ నెల 23న కానిస్టేబుల్ సత్తార్ దాడి చేసిన సంఘటనపై దానికి వత్తాసు పలికిన ఎస్ఐ కాశీనాథ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వారిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, సంఘటన జరిగి వారం రోజులు గడుస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోగా దాటివేసే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖైచి జిల్లా కార్యదర్శి గీతా మహేందర్, ఖఆఖిజ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ మరియు జిల్లా సభ్యులు జైపాల్, సురేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కట్టమైసమ్మ అమ్మవారి దేవాలయంలో చోరీ

● అమ్మవారి పుస్తే మెట్టెలు ఎత్తుకుపోయిన దొంగలు

● దొంగల కోసం పోలీసుల వేట

తాండూరు మేజర్ న్యూస్ (మే 29): తాండూరు పట్టణంలోని ఆదర్శనగర్ లోని పాత కుంటలో వెలసి ఉన్న కట్టమైసమ్మ దేవాలయంలో చోరీ జరిగింది. అమ్మవారి దేవలయంలోకి జొరబడి అమ్మవారి మెడలో ఉన్న పుస్తే మెట్టెలను దోచుకొని హుండీని ద్వంసం చేసి అందిన మేరకు అపహరించుకున్నారు. ఈ విషయం పోలీసులకు ఫిర్యాదు రావడంతో బుధవారం నాడు అక్కడికి చేరుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. సీసీ ఫుటేజ్ హార్డ్ డెస్క్ ను స్వాధీనం చేసుకొని దొంగల కోసం పోలీసులు వేట మొదలు పెట్టారు. ఏకంగా అమ్మవారి దేవలయం లోకి జొరబడి పుస్తే మెట్టెలు దోచుకోవడం చాలా పాపం అని పలువురు పేర్కొన్నారు.



## భూసేకరణ పేరిట రైతులను వేధిస్తే ఊరుకోం

–జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మే 29): రీక్రియేషన్ జోన్ పేరిట బలవంతంగా రైతుల నుండి భూసేకరణ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పండుతుందని, రైతులను వేధిస్తే చూస్తూ ఊరుకునేది లేదని జిల్లా విఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హెచ్ఎండిఏల ద్వారా ల్యాండ్ పుల్లింగ్ చేయ తలపెట్టిన ఇబ్రహీంపట్నం, శేరిగూడ, ఉప్పరిగూడ, పోచారం, కప్పాడు, తుర్కగూడ, చర్ల పటేల్ గూడ, కర్ణం కూడా గ్రామాలకు చెందిన రైతులు, రైతు నాయకులతో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశమై చర్చించారు. లేక్ డెవలప్మెంట్ జోన్, రీక్రియేషన్ జోన్ తదితర పేర్లు పెట్టి 8 గ్రామాల్లో పచ్చటి పంట పొలాలను సేకరించడానికి జరుగుతున్న కుట్రలను తిప్పికొడతామని అన్నారు. గత శాసనసభ ఎన్నికల ముందు రైతుల నుండి భూసేకరణ చేసే ప్రసక్తే ఉండదని చెప్పిన కాంగ్రెస్ నాయకులు నేడు దొడ్డి దారిలో రైతుల భూములను గుంజుకునే ప్రయత్నాలు చేయడమేమిటని మండిపడ్డారు. పరిశ్రమల కోసం, ప్రజా అవసరాల కోసం ప్రభుత్వం భూసేకరణ చేయాలి గాని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికి పంట పొలాలను గుంజుకోవడమేమిటని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. రైతులు అధికారులు పొరపాటుగా కూడి అంగీకార పత్రాలు ఇచ్చి మోసపోవద్దని రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, మండల పార్టీ అధ్యక్షుడు బుగ్గ రాములు, నాయకులు బూడిద రాంరెడ్డి, ఏనుగు భరత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కాయితి మోహన్ రెడ్డి, భరత్ కుమార్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో పడి విద్యార్థి మృతి



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మే 29): ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో పడి ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న పూజరి భరత్ చంద్ర (22) తండ్రి పూజారి రాజు, ఆగపల్లి గ్రామం, కాగా తన ఇద్దరు స్నేహితులతో కలిసి చెరువును చూడడానికి వెళ్లారు. సెల్ ఫోన్ లో ఫోటోలు దిగుతుండగా ప్రమాదవశాత్తు జారీ చెరువులో పడ్డాడు. వెంటనే స్నేహితులు ఇద్దరూ పోలీసులకు ఫోన్ చేయగా హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని అగ్నిమాపక, డిఆర్ఎఫ్ సిబ్బంది సహాయంతో గాలింపు చేపట్టి యువకుడి మృతదేహాన్ని వెలికి తీశారని తెలిపారు. అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

## మార్కెట్ యార్డును పరిశీలించిన సబితాఇంద్రారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మే 29): తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రాంలో కొత్తగా నిర్మిస్తున్న ఇంటర్ గ్రేట్ మార్కెట్ యార్డు పనులను బుధవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సబితాంద్రారెడ్డి మాట్లాడుతూ...మార్కెట్ పనులను ఎన్నికల కోడ్ అయిపోయిన వెంటనే పనులను త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను సూచించారు., కాంట్రాక్టర్‌కు రావసిన పెండింగ్ బిలులు వచ్చేవిధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ రవినాయక్, మున్సిపల్ అధ్యక్షుడు జె లక్ష్మయ్య యాదవ్,మాజీ సర్పంచ్ నర్సింహ్మారెడ్డి, బి సురేష్, యాదగిరి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.